

రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

వార్త

## గణాంకదర్శినికి శాఖల వారీగా వివరాలు సమర్పించాలి

-డీఆర్ఓ అశోక్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్ఓ అశోక్ కుమార్

**వికారాబాద్, నవంబర్ 02, ప్రభాతవార్త:**
జిల్లా, మండల గణాంక దర్శిని 2021-22 సంవత్సరానికి గాను శాఖల వారీగా మార్పులు, చేర్పులతో కూడిన వివరాలు సమర్పించాలని జిల్లా రెవె న్యూ అధికారి అశోక్‌కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా రెవె న్యూ అధికారి తన చాంబర్ లో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ సిబ్బందితో 2021-22 సంవత్సరానికి సంబంధించిన గణాంక దర్శిని రూపొందించడంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, గణాంక దర్శిని లో వివిధ పట్టికల సమాచారాన్ని సేకరించడానికి అయన తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. గణాంక మండల దర్శిని 2021-22 సంవత్సరానికిగాను పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖకు సంబంధించిన వివరాల ు సేకరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సి.నిరంజన్‌రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పి.అనిల్‌కుమార్, మత్స్యశాఖ అధికారి ఎం.చరిత, విజయ డైరీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేవరకు పోరాడతాం....



హైతాబాద్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

**షాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త :**
తమకు న్యాయం జరిగే వరకు భూపోరాటం ఆపమని చందన్‌వెల్లి భూనిర్వాసితులు తెలిపారు. బుధవారంతో రిలే నిరహార దీక్ష 95వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ.... న్యాయపరంగా తమకు రావాల్సిన భూపరిహారం తమకు అందే వరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తునే ఉంటామన్నారు. అక్రమార్కులు తమ పరిహారాన్ని తిని, జల్సాలు చేస్తుంటే తాము ఉపవాసాలతో నిరహారదీక్షను చేస్తున్నామని ఆవేధన వ్యక్తం చేశారు.ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో రైతులు అనంతం, శోభ, అంతయ్య, బాలయ్య, అంజయ్య, దయాకర్, జంగయ్య, నర్సింలు, యూసుఫ్ తదితరులు ఉన్నారు.

### నేడు అలియాబాద్‌లో విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు : ఎఇ శ్రీనివాస్‌గౌడ్

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త :** అలియాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్, సెక్షన్ ఆఫీస్ వద్ద గురువారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగ అవగాహన సదస్సు జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు పాల్గొనాలని అలియాబాద్ విద్యుత్ ఎఇ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ విద్యుత్ సెక్షన్ ఆఫీస్ లో గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ వినియోగదారుల అవగాహణ సదస్సు జరుగుతుందని, ఏమైనా సమస్యలు ఉంటే దీనిలో తెలియజేయాలని విద్యుత్ ఎఇ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు.

## కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట



చీర్యాల నాట్కాన్ చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎంపిపి ఇందిర,సర్పంచ్ తుంగ ధర్మేందర్

**కీసర, నవంబరు2ప్రభాతవార్త:** కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు. మంగళవారం చీర్యాల గ్రామంలోని నాట్కాన్ చెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆద్వర్యంలో అందజేసిన చేపపిల్లలను ఎంపిపి, ,సర్పంచ్ చెరువులో వదిలేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నదని,తెలంగాణ వచ్చిన తరువాతనే మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారపు శ్రీహరిగౌడ్,మత్స్యకారులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు టిడి వ్యాక్సినేషన్

-కలెక్టరేట్‌లో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం

-పిల్లలకు ధనుర్వాతం రాకుండా ఉండేందుకు వ్యాక్సిన్

-జిల్లా కలెక్టర్ నిఖిల

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకే టిడి వ్యాక్సినేషన్ వేయనున్నట్లు జిల్లా కలెక్టర్ నిఖిల పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో టి.డి వ్యాక్సినేషన్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలకు ధనుర్వాతం రాకుండా ఉండేందుకు టి.డి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ నెల 7 నుండి 19వరకు నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యాక్సినేషన్ చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సూక్ష్మ ప్రణాళికను సిద్ధం చేసుకొని వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు.10 మరియు 16 సంవత్సరాల వయస్సు గల బాల,బాలిక వివరాలను గ్రామాల వారీగా సిద్ధం చేసుకుని బడిలో ఉన్న,బడి బయట ఉన్న పిల్లలకు వ్యాక్సినేషన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో నవంబర్7,8 తేదిల్లో గ్రామాల్లో మున్సిపాలిటీ వార్డులలో వ్యాక్సినేషన్ చేయాలని అదే విధంగా నవంబర్ 9,10,11న ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో ప్రణాళిక బద్ధంగా పెద్ద మొత్తంలో వ్యాక్సినేషన్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.వ్యాక్సినేషన్‌పై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో,వార్డుల్లో వ్యాక్సినేషన్ చేసిన వివరాలను ఆశా వర్కర్లు ,ఏఎన్ఎంలు రోజు అందించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.అత్యవసర సమయాల్లో సంప్రదించేందుగాను ఫోన్ నంబర్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిఖిల

**బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసిన వారిపై చర్యలు**
బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు.కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పొగాకు నియంత్రణ సెల్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నివారించేందుకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో సంచరించే స్థలాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు.బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,సినిమా థియేటర్లు, ఆసుపత్రులు, కళాశాలలు పరిసరాల్లో పొగాకు తీసుకోవడం వల్లే జరిగే నష్టాలు, ప్రమాదాలపై అవగాహన కల్పించే సూచిక బోర్డులు,గోడ ప్రతులను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.సమావేశానంతరం కోప్టా సెక్షన్స్ సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశాల్లో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వాన్ కుమార్,విద్యా శాఖ అధికారి రేనుకాదేవి,జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, అడిషనల్ ఎస్పీ రషీద్,కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిఖిల

## ప్రభుత్వ పాఠశాలలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**శంకర్‌పల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :**
పౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి(ఎఫ్ఎల్ఎన్) ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా భావన కార్యక్రమాన్ని శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ, మీర్జాగూడ, బుల్కాపూర్ పాఠశాలలను రంగారెడ్డి జిల్లా అధనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, విద్యాధికారి సుశిందర్‌రావుతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ఎంతవరకు విద్యార్థులు బేసిక్స్‌ను సాధించారని పాఠశాలలకు వెళ్లి పరీక్షించడం జరిగింది. ఉపాధ్యాయులందరూ కూడా తప్పనిసరిగా పాఠ్యపథకము, బోధనపకరణాలు ఉపయోగించి పాఠాలు బోధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణిత ప్రక్రియలలో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటేష్, మండల విద్యాధికారి అక్బర్, మండల నోడల్ అధికారి నరహరి, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రవీందర్‌గౌడ్, జన్వాడ సర్పంచ్ లలితానరసింహ్మా, ఎంపీటీసీ నాగేందర్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధనపు కలెక్టర్

# షాద్‌నగర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దున్నరాజుల ఆట

- హాజరైన పట్టణ ప్రముఖులు

**షాద్‌నగర్, నవంబర్ 1, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో వార్డు కౌన్సిలర్ నడికూడ సరితాయాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలను మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించుకున్నారు. సదర్ ఉత్సవాలకు రాష్ట్రయాదవ సంఘం నేతలు గుర్రంపల్లి శ్రీనివాస్‌యాదవ్, ఎడ్ల హరిబాబుయాదవ్, వినోద్‌యాదవ్, బేరి రామచందర్, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ యాదయ్య యాదవ్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఉత్సవాల్లో హర్యానాకు చెందిన దున్నరాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలివడంతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా తయారైన దున్నరాజుల సయ్యాటలు, యువకుల ఆటపాలతో వార్డులో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంతకు ముందు వార్డు కౌన్సిలర్ నడికూడా సరితా యాదవ్ నుంచి దున్నరాజులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సదర్ ఉత్సవాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, యాదవ సంఘం తాలూకా అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ... షాద్‌నగర్ పట్టణంలో సదర్ ఉత్సవాలకు మొట్టమొదటి సారి అశేష జన ప్రవాహంగా రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాల్లో డోలు వాయిద్యాలతో కళాకారులు, పట్టణానికి చెందిన యూసుబ్ బిత్తిర్ సత్తి వేశదరణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గు నూరు విశ్వం, కౌన్సిలర్లు విశాల, శ్రీనివాస్‌గౌడ్, బచ్చలి నర్సింహు లు, యుగంధర్, చెట్ల నర్సింలు, జూపల్లి శంకర్, చిన్న, పిల్లి శేఖర్, పిన పాక ప్రభాకర్, నక్కల వెంకటేష్‌గౌడ్, రఘుచారి, జనార్ధన్‌యాదవ్, మహేష్‌యాదవ్, నడికూడ రవికుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మురళీ యాదవ్, విప్పరి నరేష్, భిక్షపతిముదిరాజ్ పాల్గొన్నారు.



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న దున్నరాజులతో నాయకులు

## హాకీంపేట్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముహూర్తం

-తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు



హకీంపేట్ ఫేస్-2లోని శివగణేశ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముహూర్తం చేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త**
హకీంపేట్ ఫేస్ట్-2లోని శివగణేశ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ముహూర్తం చేశారు. బుధవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ ఫేజ్-2లోని శివగణేశ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు సుమారు 5లక్షల రూపాయలతో చేపడుతున్నట్లు చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించటానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చైర్మన్ రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాలనీ అధ్యక్షులు అమృతరెడ్డి, యాదగిరి, కరుణాకర్, దర్శన్, సునీత, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని బాలానగర్, కూకట్‌పల్లిలో కొనసాగిన యాత్ర



మేడ్చల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు భారత్ జోడో యాత్రకు తరలివెళ్లిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 2, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని బాలానగర్, కూకట్‌పల్లిలో భారత్ జోడో యాత్ర కొనసాగింది. అయితే దీనిలో పాల్గొనటానికి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర సందర్భంగ రాహుల్ గాంధీతో పాటు టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క పాల్గొనటం జరిగింది. అయితే జిల్లా నుంచి మేడ్చల్ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, జిల్లా నాయకులు సురేందర్‌ముదిరాజ్, పలువురు జిల్లా నాయకులు, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, పలువురు కాంగ్రెస్ నాయకులు భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బాలానగర్ చౌరస్తా వద్ద ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీకి స్వాగతం పలికారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహంతో పాటు కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టతకు దోహదపడినట్లు టిపిసిసి సీనియర్‌అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల్లో, యూత్ కాంగ్రెస్‌లో మరింత ఉత్సాహం ఏర్పడిందని అన్నారు. భారత్ జోడో యాత్ర జిల్లా పరిధిలోని బాలానగర్, కూకట్‌పల్లి మీదుగా నుంచి సంగారెడ్డి జిల్లా పరిధిలోకి భారత్ జోడో యాత్ర వెళ్లింది.



భారత్ జోడో యాత్రలో పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి ,నాయకుల దృశ్యం

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**శంకర్‌పల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :**
బాబా సాహెబ్ అంబేద్కర్ తల భాగాన్ని ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల ఇంచార్జీ కాడిగళ్ల ప్రవీణ్‌కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ.... జోగులాంబ గద్వాల్ జిల్లా దారూర్ మండలం రేవులపల్లి గ్రామంలో మధ్యాహ్న సమయంలో రేవులపల్లి గ్రామానికి మున్నూరు కాపు కులానికి చెందిన రఘు తండ్రి నల్లారెడ్డి మంగళవారం మధ్యాహ్న సమయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ తల భాగాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అక్కడ కొంతమంది వ్యక్తులు ప్రత్యక్షంగా వీడియో తీయడం జరిగిందని, అంబేద్కర్ విగ్రహంను ధ్వంసం చేసిన సైకో రఘురెడ్డిని కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. భారతదేశంలో బాబాసాహెబ్, మహానీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, దేశంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువైందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లిమళ్లి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షులు గండయ్య, ప్రధాన కార్యదర్శి శివశంకర్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, నర్సింలు, శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ నాయకులు వంశీ, మనోజ్ తదితరులు ఉన్నారు.

## బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఇంట్లో చోరీ

**బొంరాస్‌పేట్,నవంబర్2,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో కుమ్మరి నర్సిములు ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్ఐ నయుమోద్దీన్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంకు చెందిన కుమ్మరి నర్సిములు అక్టోబర్ 27వ తేదినుండి ఇంటికి తాళంవేసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నరని ఇదే అదునుగా ఇంట్లో చోరీకి పాల్పడటం జరిగిందని అన్నారు. ఇంట్లో ఉన్న ఒక ఎల్సిడి టీవి ధర 50వేల రూపాయాలు,నగదు 20వేల రూపాయాలు చోరీ జరిగినట్లు భాదితుల కుమ్మరి నర్సిములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ నయుమోద్దీన్ అన్నారు.

## ఇంటిపన్నులు వసూలు చేయండి: డిఎల్‌పివో

-డంపింగ్ యార్డు,నర్సరీలను సందర్శించిన అధికారులు

- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే నోటీసులు అందించండి

**బషీరాబాద్,నవంబర్ 02,ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలను డిఎల్‌పివో శంకర్ నాయక్,బషీరాబాద్ ఎంపిడివో రమేష్ కలిసి బుధవారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామాలలో పారిశుధ్యం,డంపింగ్ యార్డు,నర్సిరీలతో పాటు,అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం బషీరాబాద్ ఎంపిడివో కార్యాలయానికి చేరుకొని 36 గ్రామపంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఎల్‌పివో మాట్లాడుతూ తాను సందర్శించిన గ్రామాలల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని సమావేశంలో పేర్కొన్నారు.పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం మరియు నర్సరీలపై,అవెన్యూ ప్లానిటేషన్ లపై దృష్టి పెట్టాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి జిపిలో ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు.పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన యజమానులకు నోటిసులు అందించాలని ఆదేశించారు.జిపిలో జరిగే ప్రతి పనులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.బిల్లుల వసూళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.



సమావేశంలో మాట్లాడుతూన్న డిఎల్‌పివో

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి: పావని



ఘట్‌కేసర్ సోనా కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:**
పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ రోడ్డు 10వ వార్డు పరిధిలోని సోనా కాలనీలో బుధవారం ఆమె స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌తో కలిసి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కాలనీలో కరెంట్ లోఓల్టేజీ ఉండటంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ అధికారులు 25 కెవీ సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మన్‌ను ఏర్పాటు చేయగా కొబ్బరి కాయలు కొట్టి అందుబాటులోకి తెచ్చారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ కరెంట్ సమస్య ఉన్నా అధికారులకు తెలియజేసి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చైర్‌పర్సన్ తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్, విద్యుత్ ఏఈ సతీష్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్, లైన్‌ఇంచార్జ్‌లు ప్రతాపరెడ్డి, నర్సయ్య, లైన్‌మెన్ రవి, నాయకులు అంజనేయులు, సత్యానారాయణ, రాందాసు, శశిధరణ్, మున్నా, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌కు సిల్వర్ కాయన్ ప్రదానం



భారత వజ్రోత్స వాలను పురస్కరించుకుని అల్వాల్ సొసైటీ వారు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావును సన్మానించి సిల్వర్ కైన్‌ను అందజేసిన వైస్‌చైర్మన్ ఎం.బాల్‌రాజు, పాల్గొన్న కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, తదితరులు దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త**

భారత వజ్రోత్స వాలను పురస్కరించుకుని అల్వాల్ సిండికేట్ రైతుల సేవా సహకార సంఘం వారు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావును సన్మానించి సిల్వర్ కౌన్‌ను ఆ సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.బాల్‌రాజ్ అందజేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఆయనను సొసైటీ నుంచి కలిసి సన్మానించి సిల్వర్ కైన్‌ను భారత వజ్రోత్స వాలను పురస్కరించుకుని అందజేశారు. అల్వాల్ ఆ సొసైటీ వారు సర్వసభ్య సమావేశంలో నిర్ణయించిన విధంగ సంఘం సభ్యులకు కూడ సిల్వర్ కైన్స్‌ను అందజేశారు. అయితే చైర్మన్ కె.రాజేశ్వ ర్‌రావును మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించి సిల్వర్ కైన్‌ను గుర్తింపుగ అందజేశారు. దీనిలో కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పలువురు సొసైటీ వారు కూడ పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన పాఠశాల యాజమాన్యం



విద్యార్థిని సాక్షి యాదవ్‌ను అభినందించిన పాఠశాల యాజమాన్యం

**మేడ్చల్, నవంబర్ 2. ప్రభాతవార్త ః**

నాసా కాంటెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిని సదరు పాఠశాల యాజమాన్యం అభినందించింది. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సాక్షి యాదవ్ నాసా కాంటెస్ట్‌లో ఉత్తమ ప్రతి భ కనబర్చి అమెరికాకు వెళ్లినందుకు గాను ఆమె బుధవారం పాఠశాలలో యాజమాన్యం అభినందించి సత్కరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ కో ఆర్డినేటర్ సీతారామం, జోనల్ డీన్ జయపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ అహ్మద్, డీన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌పై దాడి చేస్తే సహించేది లేదు : అధ్యక్షులు



సిఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

**దోమ.నవంబర్ 2 ప్రభాతవార్త :**

బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజెందర్‌పై దాడి చేస్తె సహించేది లేదని దోమ మండల బిజెపి అధ్యక్షులు శేరిరాంరెడ్డి,మండల బిజెపి నాయకులు హెచ్చరించారు.బిజెపి నాయకులపై ఈటెల కాన్వయ్‌పైటిఆర్‌ఎస్ నాయకుల దాడిని నిరసిస్తు బుదవారం దోమ మండల కేంద్రములోని చౌరస్తాలో మండల బిజెపి నాయకులు ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ మునుగోడునియోజకవర్గంలోని పలివెల గ్రామంలో ఎమ్మెల్యే ఈటెల రాజెందర్,బిజెపి నాయకులు ప్రశాంతంగా ప్రచారంచేస్తుంటే టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పల్లారాజెశ్వరిరెడ్డి అనుచరులు దాడి చేశారని అన్నారు.ఇలాంటి దాడులు జరిపితేబిజెపిపార్టీ ఉరుకునేది లేదని, ముకుమ్మడిగా తిరిగి దాడులు చేయవలసి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గినిజన మోర్చా అధ్యక్షులు లింబ్యానాయక్,బిజెపి కార్యదర్శులు కేశవులు,బీరప్ప, నాయకులు, పండరీ నాథ్,మహెశ్, కిసాన మోర్చా కార్యదర్శి జనార్దన్,బిజెవైయం కార్యదర్శి మహేశ్‌కుమార్, దాసు, అంజనేయులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఫారం 19 అందించిన పిఆర్‌టియు నాయకులు

**దోమ.పవంబర్ 2 ప్రభాతవార్త :**

మార్చిలో జరిగే ఉమ్మడి రంగారెడ్డి,హైద్రాబాద్,మహబుబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు పత్రాలను అందరు అందించాలని దోమ మండల పిఆర్‌టియు అధ్యఓఉలు కేశవులు,కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.బుదవారం దోమ తహీసిల్‌దార్ కార్యాలయములో పారం 19. ను అందజేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్ర పిఆర్‌టియు సంఘం గుర్రం చెన్నకేశరెడ్డిని బలపరిచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య,ఉపాద్యాయులు వీరప్ప తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి విమర్శ



ఇక్కరెడ్డిగూడ గ్రామంలో సిపిఐ జెండాను అవిష్కరిస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి

**చేవెళ్ల, నవంబర్ 2, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి విమర్శించారు. బుధవారం చేవెళ్ల మండలం ఇక్కరెడ్డిగూడ గ్రామంలో సిపిఐ జెండాను అవిష్కరించారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి మాట్లాడుతూ పార్టీని బలోపేతనం చేసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గ్రామాలల్లో సిపిఐ గ్రామ కమిటిలను వేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విదానాలను అవలంబిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యాయుడు ప్రభులింగం, సిపిఐ కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల పార్టీ కార్యదర్శి మల్లేష్, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కందికోండ రాములు,మహిళ సంఘం మండల పార్టీ అధ్యక్షురాలు మంజూల, సిపిఐ గ్రామ కార్యదర్శి అశోక్, సిపిఐ గ్రామ కార్యకర్తలు సాయిలమ్మ, విజయమ్మ, కంసమ్మ, సత్యమ్మ, బీమమ్మ, మల్లేష్,జంగయ్య, బాలమని తదితరులు పాల్గోన్నారు.

### నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో గురువారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఏఇ సతీష్‌కుమార్ తెలిపారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్‌పిడిసిఎల్) ఆధ్వర్యంలో వినియోగదారుల దినం సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు, సమస్యలపై వినతులు స్వీకరిస్తామని ఆయన చెప్పారు. విద్యుత్ ఘట్‌కేసర్, నారపల్లి, పీర్జాదీగూడ సబ్‌స్టేషన్ల పరిధిల్లోని వినియోగదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కరెంట్ సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు అందజేయాలని ఆయన సూచించారు.

# ఈటల రాజేందర్‌పై దాడికి నిరసనగా సిఎం కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం



కీసరలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

### కీసర మండలంలో

**కీసర, నవంబరు2, ప్రభాతవార్తః** హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎంఎల్ఏ ఈటల రాజేందర్‌పై మంగళవారం టీఆర్ఎస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా బుధవారం మండల కేంద్రమైన కీసరలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేశం మల్లేష్‌గౌడ్ ఆద్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పూసుగుంట ప్రభాకర్‌రెడ్డి ఓడిపోతారనే భయంతో తట్టుకోలేకనే బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకులు దాడికి దిగారన్నారు. అధికార మదంతో టీఆర్ఎస్ నాయకులు గుండాల్లా వ్యవహరించి ఎమ్మెల్యేపై దాడికి దిగారన్నారు. ఇకనైనా టీఆర్ఎస్ నాయకులు దాడులను ఆపకపోతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు వంగేటి బాపిరెడ్డి, కోల బాలరాజు యాదవ్, నాయకులు రాగుల అశోక్, మెట్టు క్రిష్ణ, గుండెబోయిన అయిలయ్య, చినింగణి సుధాకర్, సత్యనారాయణ, దుర్గేష్, గోసుల శ్రీనివాస్, నల్ల వెంకట్‌రెడ్డి, పవన్‌గౌడ్, నాగరాజు, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గంలో మాజీ మంత్రి, బిజెపి జాతీయ నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ సిఎం దిష్టిబొమ్మను శామీర్‌పేట ఉమ్మడి మండల బిజెపి నాయకులు దగ్ధం చేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి ఆధ్వర్యంలో మునుగోడులో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయపై జరిగిన దాడిని ఖండిస్తూ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ మునుగోడులో ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయటంతో ఆయన సిబ్బందికి గాయాలు అయినట్లు, కార్లు కూడ ధ్వంసం అయినట్లు టిఆర్ఎస్ దాడులను తీవ్రంగ ఖండిస్తున్నట్లు తెలిపారు. మునుగోడులో టిఆర్ఎస్ ఓటమి ఖాయమని, బిజెపి విజయం సాధించనుందని దీన్ని గమనించిన టిఆర్ఎస్ నాయకులు బిజెపిపై దాడులకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు తధ్యమని, ఆయన గెలుపు కోసం ప్రజలు ఆసక్తిని చూపుతున్నారని, టిఆర్ఎస్ పార్టీకి, ప్రభుత్వానికి గుణపాఠం చెప్పనున్నారని బుద్ది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యదర్శి ఎన్.హైమారెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చ కార్యదర్శి ఎం.మహేశ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శిలు కీసరి నర్సింగ్‌రావు, జంగారెడ్డి, జిల్లా,మండలాల నాయకులు పల్లె కుమార్‌గౌడ్, చొప్పరి లక్ష్మణ్, తులసి కృష్ణ, యాస్కి సాయిగౌడ్, కె.బాల కృష్ణ, బి.రాజు, బి.శ్యామ్, పి.జగన్మోహన్‌రెడ్డి, ఈ.దేవేందర్, ఆర్.నారాయణ, చీర్ల సంజీవ, రాఘవేందర్, సిహెచ్ నాగేశ్, తతదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్ చౌరస్తా వద్ద మండల బిజెపి నాయకులు సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దృశ్యం,పాల్గొన్న బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి,పలువురు నాయకులు



ఘట్‌కేసర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

### ఘట్‌కేసర్ మండలంలో

**ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:** మునుగోడులో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ దాడికి నిరసనగా బుధవారం ఘట్‌కేసర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఈటలపై ఆర్‌బిఎస్ చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో కొద్దిసేపు రస్తారోకో చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు కాలేరు రామోజీ, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, ఎంపిటిసి–మహిళా మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిడి శోభారాణి, మున్సిపల్, మండల ప్రధాన కార్యదర్శులు గుండ్ల రామతీర్థ, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, జిల్లా మోర్చల నాయకులు సగ్గు మోహన్‌రావు, ఎదుగని శ్రీరాములు, పల్లె మధుసూధన్‌గౌడ్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు కొమ్మిడి దామోదర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చలపతి, నరేశ్, పవన్‌యాదవ్, సిద్దిరాజు, మచ్చేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, నరేశ్, సుమిత్ర, విక్రాంత్‌రెడ్డి, నగేశ్, వెంకట్‌రెడ్డి, సురేంద్ర, సుధాకర్‌రెడ్డి, నందు, వీరేశం, మాధవి, చిరంజీవి, బసవరాజు, నర్సింహ్మారెడ్డి, సుధాకర్, నరేశ , సాయికిరణ్, సాయిలు, ఉదయ్, నవీన్, సత్యనారాయణ, రాము, వం శీ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిని జీర్ణించుకోలేకే బిజెపి నేతలపై దాడులు

**నర్సాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త:** మునుగోడులో ఉప ఎన్నికల సందర్భంగా ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులపై టిఆర్ఎస్ కార్యకర్తల దాడిని నిరసిస్తు నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవుతుందని జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులపై దాడులు చేశారని ఆరోపించారు. ఎన్ని నాటకాలు ఆడినా మునుగోడులో బిజెపి విజయం సాధిస్తుందన్న ధీమాను వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్‌గుప్త, నాయకులు గుండం శంకర్, నాగరాజు, ఎరుకలి యాదగిరి, బాల్‌రాజు, శ్రీకాంత్, బిజెవైఎం అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, రాజేశ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కౌన్సిలర్

**హుస్నాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ కొంకటి నళినిదేవిరవి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని ఒకటవ వార్డు నేతాజీ నగర్‌లో మున్సిపల్ సిబ్బందితో రోడ్డుకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితో పాటు పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రులకు అండగా నిలిచిన తోటి మిత్రులు

**బెజ్జంకి నవంబర్ 2, ప్రభాతవార్త :** మిత్రుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న తోటి మిత్రులు అతడి కుటుంబానికి రూ.11,000 ఆర్థికసహాయం అందజేశారు. మండలంలోని గాగిళ్ళపూర్ గ్రామానికి చెందిన సంతోష్ చారి అనే వ్యక్తికి రెండు కిడ్నీలు పాడవడంతో భార్య ఒక కిడ్నీ ఇవ్వడం జరిగింది. వారిరువులు ఆరు నెలల పాటు నిమ్స్ ఆసుపత్రిలోనే ఉంటూ చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచించగా అక్కడే ఉండి చేయించుకోలేని వారి ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ సోషల్ మీడియాలో కావడంతో చెలించిన సంతోష్ పదవతరగతి 2001–2002 బెజ్జంకి పూర్వ విద్యార్థులు బుదవారం రోజున 11,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం దిగుబడి బీమా పాలసీ

శామీర్‌పేట నవంబర్2, ప్రభాతవార్త : అగ్రగామి సాధారణ బీమా కంపెనీ అయిన హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ, రైతుల కోసం సృజనాత్మక మరియు టెక్నాలజీ వెన్నుదన్నుతో కూడిన పొలం దిగుబడి బీమా పాలసీని ప్రారంభిస్తున్నట్లుగా ప్రకటించింది. ఇది తనదైన రకం మొట్టమొదటి బీమా పరిష్కారం ఇందులో స్థానికం చేయబడిన పొలం స్థాయి వర్తింపును అందజేయడానికై ఉపగ్రహ ఆధారిత సూచిక ఉపయోగించబడుతుంది. ఉపగ్రహ ఆధారిత డేటా ఆధారంగా అది విత్తనం వేయడం నుండి పంటకోత వరకు పంట కాలం వ్యాప్తంగా సమగ్రమైన కవరేజ్‌ని అందిస్తుంది. ఈ ఉత్పాదన రైతులకు కార్పొరేట్, వ్యవసాయ పెట్టుబడుల కంపెనీ ఎఫ్‌పిసి ఒప్పందాల క్రింద లక్ష్యంగా చేసుకోబడింది. నిర్దిష్ట పంట యొక్క చారిత్రాత్మక ఉపగ్రహ ఇమేజింగ్ డేటా బహిరంగ డొమైన్‌లో అందుబాటులో ఉన్న ఒక రిమోట్ సెన్సింగ్ పద్ధతిని ఉపయోగించడం ద్వారా ప్రతి పంట దిగుబడి కొరకు ప్రవేశపు సూచిక విలువ లెక్కించబుడుతుందని వెల్లడించింది.

## 4,5 తేదీల్లో బివిఆర్‌ఐటిలో 3 వ అంతర్జాతీయ సదస్సు

**నర్సాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త:**

ఈ నెల 4, 5 తేదీల్లో బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్, బయో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్‌పై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసదస్సును బివిఆర్‌ఐటి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, ఎన్‌ఐటి జలందర్ తో కలిసి నిర్వహిస్తుంది. కెమికల్ బయో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రంగాల్లో అసలైన పరిశోధనా సహకారాలను ఆహ్వానిస్తుంది. ఈ అంతర్జాతీయ సదస్సును శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కెవి.విష్ణురాజు ప్రారంబిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హైద్రాబాద్‌లోని ఐఐసిటి సీనియర్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్, గౌరవ అతిథిగా కిరణ్‌కుమార్, చీఫ్ మేనేజర్ సెంట్రల్ ఇన్సిట్యూట్ ఆఫ్ పెట్రోల్ కెమికల్స్ ఇంజనీరింగ్, అండ్ టెక్నాలజీ హైద్రాబాద్‌లు పాల్గొంటారని తెలిపారు.

## ఇళ్ల పరిసరాలలో పరిశుభ్రత పాటించాలి

### -బస్తీ దవాఖానాలో వైద్యసేవలు పొందాలి



బాలాజీనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:**

ప్రజలు చెత్తను బయట వేయకూడదని చెత్త సేకరణ ఆటోలను వినియోగించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డులోని బాలాజీనగర్ కాలనీలో బుధవారం ఆమె పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తడిచెత్త, పొడిచెత్తలను వేరుగా చేసి ఆటోలో వేయాలని, బహిరంగ స్థలాల్లో చెత్త వేస్తే పరిసరాలు అపరిశుభ్రతగా మారుతాయని ఆమె ప్రజలకు తెలియజేశారు. అనంతరం బస్తీ దవాఖాలో చైర్‌పర్సన్ వైద్య పరీక్షలు చేయించుకొని అనారోగ్యంతో బాధపడుతున్నవారికి వైద్య సిబ్బంది ద్వారా చికిత్స చేయించారు. రోగులు బస్తీ దవాఖాను వినియోగించుకొని మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆమె వెంట సూపర్‌వైజర్ రాములు, వార్డు ఇంచార్జ్ ఐలేశ్, పాషా, మంజుల, సాయికిరణ్‌లు ఉన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి రద్దు

### -టిపిసిసి సభ్యుడు సంజీవరెడ్డి

**పెద్దశంకరంపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:** ధరణి పోర్టల్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే దాన్ని రద్దుచేస్తామని టీపీసీసీ సభ్యులు సంజీవరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలో ఉతులూర్, బూరుగుపల్లి, శంకరంపేటలలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6వ తేదీన రాహుల్‌గాంధీ పాదయాత్ర నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మండల పరిధిలోని రాణి శంకరమ్మ భూములను తిరిగి సాగు చేసుకుంటున్న రైతులకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, నారాగౌడ్, సంగమేశ్వర్, విజయ్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, వినోద్ పాటిల్, సాయిరెడ్డి, సంగప్ప, వీరాగౌడ్, ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లోజుల మధురమ్మ మృతికి సంతాపం

**హుస్నాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** భారత విప్లవోద్యమానికి ఊపిరులు ఊది ఇద్దరు కుమారులను ప్రజలకోసం మావోయిస్టులకు అందించిన మాతృమూర్తి మల్లోజుల మధురమ్మ సోమవారం రాత్రి తుదిశ్వాస విడువడం పట్ల సిపిఐ(ఎంఎల్)ప్రతిఘటన కార్యదర్శి షేక్‌షావలి, పివైఎల్ రాష్ట్ర కన్వీనర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంత అక్కన్నపేట మండలం కపూర్‌నాయక్ తండ గ్రామ సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ ఒక ప్రకటనలో విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు నక్సల్బరీ విప్లవోద్యమానికి ఇద్దరు కొడుకులను అందించిన వీరమాత మధురమ్మ అని కొనియాడారు. మల్లోజుల కోటేశ్వరరావు(కిషన్‌జీ), మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టులకు అందించి పేదలు బడుగు బలహీనవర్గాల గోసలను తీర్చేందుకు తోడ్పడిన ధీరురాలు త్యాగమూర్తి మధురమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

### పలు నగరాల్లో సర్వీసును విస్తరించడమే లక్ష్యం

నాగారం నవంబర్2, ప్రభాతవార్త : అగ్రగామి టెలీకమ్యూనికేషన్స్ సేవా ప్రదాత అయిన భారతీ ఎయిర్‌టెల్ తాను తన నెట్‌వర్క్‌పై 1మిలియన్ విశిష్ట 5జి వాడుకదారు మార్కును అధిగమించి ముందుకు వెళ్లినట్లుగా నేడు ప్రకటించింది. నెట్‌వర్క్ సైతమూ ఇంక నిర్మించబడుతూ ఉండగానే తన వాణిజ్యపరమైన ప్రారంభాన్ని మొదలుపెట్టిన 30రోజుల లోపునే కంపెనీ ఈ మైలురాయిని సాధించింది. ఈ నెల మొదట్లో హైదరాబాద్‌తో పాటు పలు నగరాల్లో తన 5జీ సర్వీసుల ఆగమనాన్ని ప్రకటించింది. సిటిఓ రణదీప్ సెఖాన్ మాట్లాడుతూ...మొత్తం దేశాన్ని అంతటిని అనుసంధానించే దార్శనికతో మేము మా నెట్‌వర్క్‌ని ముందుకు తీసుకువెళ్లడం కొనసాగిస్తాం అన్నారు.

## అవినీతి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకం




కార్యక్రమంలో మాట్లాడుతున్న కేపీఆర్ఐటీ డైరక్టర్ వెంకటరమణారెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:**

సమాజంలో అవినీతి, లంచగొండితనం నిర్మూలనకు విద్యార్థులు తమవంతు కృషి చేయాలని కేపీఆర్ఐటీ డైరక్టర్ వెంకటరమణారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సహకారంతో అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా కేపీఆర్ఐటీ డైరక్టర్, ప్రిన్సిపల్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిర్మూలనకు విద్యార్థులు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. దేశంలో అవినీతి పెరిగిపోతే భవిష్యత్తులో నైపుణ్యత కల్గిన యువతకు అవకాశాలు తగ్గిపోతాయని అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కేపీఆర్ఐటీ ప్రిన్సిపల్ ఈశ్వర్, వైస్‌ప్రిన్సిపల్ శ్రీనాథ్‌క్రషబ్, అధ్యాపకులు, పవర్‌గ్రిడ్ అధికారులు, ఎస్ఆర్ రీజియన్, హెచ్ఆర్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన వ్యక్తికి పది సంవత్సరాలు జైలు..రూ 5 వేల జరిమానా

**మేడ్చల్, నవంబర్ 2. ప్రభాతవార్త ః** పెండ్లి చేసుకోవడానికి నిరాకరించినందుకు గాను మహిళపై దాడి చేసిన సంఘటనలో ఓ వ్యక్తికి పది సంవత్సరాల జైలు శిక్ష, రూ 5 వేల జరిమానా విధిస్తూ మేడ్చల్ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. వివరాల ప్రకారం మేడ్చల్ న్యాయస్థానం పరిదిలోకి వచ్చే దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీడిమెట్ల ప్రాంతంలో గల వినాయకనగర్ కాలనీ, అయోధ్య నగర్ మేయి న్ రోడ్డులో తన ఇద్దరు పిల్లలతో పక్కి రాజ్యలక్ష్మీ (34)నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తుంది. భర్త ప్రసాద్ మృతి చెందడంతో కుటుంబ భారాన్ని భుజాలపై వేసుకుని స్థానిక ఫ్యాన్ తయారి కంపనీలో 2016వ సంవత్సరంలో ఉద్యోగం చేస్తున్నది. ఈ క్రమంలో ఆమె సోదరి పని చేస్తున్న స్థానిక వెంకట దుర్గ పిస్టిన్ కంపనీలో నీలు ఉరఫ్ నిత్యానందదాస్ అనే వ్యక్తి కూడ పని చేస్తున్నాడు. అతడు సోదరి ద్వారా రాజ్యలక్ష్మీతో పరిచయం ఏర్పాటు చేసుకుని ఆమెను వెంబడిస్తూ భర్తలేని ఆమెను పెండ్లి చేసుకో వాలని వేధిస్తూ తరచూ ఇంటికి వెళ్లేవాడు. ఎంతతిరిగినా ఆమె పెండ్లికి ఒప్పుకోకపోవడంతో ద్వేషం పెంచుకున్న నిత్యానందదాస్ 2016 సంవత్సరం నవంబర్ 18న సాయంత్రం 6.45 గంటలకు అయోధ్య నగర్ మేయిన్‌రోడ్డు శివాలయం సమీపంలో రాజ్యలక్ష్మీ వస్తుండగా కోసంతో తన వెంట తెచ్చుకున్న కెమి కల్ ఆసిడ్‌ను ఆమెపై చల్లాడు. దీంతో తీవ్ర గాయాలైన ఆమెను అప్పట్లో స్థానిక ఆస్ప త్రికి తరలించారు. ఆమె సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మేడ్చల్ న్యాయస్థానం ఈ కేసును విచారించి బుధవారం రోజు నిందితునికి పది సం వత్సరాలు జైలు, రూ 5 వేల జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి రమేష్ బాబు తీర్పు ఇచ్చారు.

## ఏబీవీపీ ఘట్‌కేసర్ నగర కమిటీ ఎన్నిక



నూతన కమిటీని నియమిస్తున్న ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులు శ్యామ్‌కిరణ్

**ఘట్‌కేసర్, నవంబర్ 2, ప్రభాతవార్త:**

అఖిల భారత విద్యార్థి పరిషత్ ఘట్‌కేసర్ నగర కమిటీని బుధవారం ఎంపిక చేశారు. శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అరవింద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంకం శ్యామ్‌కిరణ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్ నగర కార్యదర్శిగా భాను, ఉపాధ్యక్షులుగా రోహిత్, అమర్‌నాథ్, సంయుక్త కార్యదర్శిగా భాను, ఓంకార్, మనీష్, కార్యవర్గసభ్యులుగా సాహిత్, శివ, నితిన్, వినయ్, సాయితేజలను నియమించారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు అరవింద్, శ్యామ్‌కిరణ్‌లు మాట్లాడుతూ భారత దేశ పునర్నిర్మాణమే ఏబీవీపీ లక్ష్యమని, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు

## లింగాపూర్‌లో విలేజ్ మ్యాప్ వేసిన విద్యార్థులు

**నర్సాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థిని విద్యార్థులు విలేజ్ మ్యాప్‌ను వేయడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యార్థులు లింగాపూర్ గ్రామ మ్యాప్‌ను వేశారు. మ్యాప్‌లో ప్రతి వాడ, బజార్‌ను, గల్లి దృశ్యాలను చిత్రీకరించారు. మ్యాప్‌తో గ్రామ పరిసరాలను ఒకేచోట నుండి వీక్షించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో లింగాపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పలపు అశోక్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఉప్పలపు లక్ష్మి నర్సయ్య, గ్రామస్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే బిజెపి నాయకులపై దాడులు

**హుస్నాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిపై ఓడిపోతామనే భయంతో టిఆర్ఎస్ నేతలు బిజెపి నాయకులపై దాడులకు దిగుతున్నారని బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఇటీవల హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణు యాదవ్, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు బద్దిపడిగ జైపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్, నాయకులు పోలోజు రవిందర్, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్, అశాడపు శ్రీనివాస్, జనగామ వేణుగోపాల్‌రావు, డా అక్కు శ్రీనివాస్, గుగులోతు రాజునాయక్ పాల్గొన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

### దాడులకు ప్రత్యక్ష దాడులు తప్పవు...

మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే సర్వే రిపోర్టులు చూసిన టిఆర్ఎస్ నాయకులు దానిని జీర్ణించుకోలేకపోతున్నారని బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి అన్నారు. ఇటీవల ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తూ బిజెపి అక్కన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వీరాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి చెరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్దంగా టిఆర్ఎస్ నాయకులు దాడులకు దిగుతున్నారని ఇప్పటికైనా మానుకోకపోతే దాడులకు ప్రత్యక్ష దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమలంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఐలయ్య, కార్యదర్శి సంపత్, నాయకులు రాజ్ కుమార్, కళ్యాణ్‌విష్ణు, అనిల్‌నాయక్, తిరుపతి, హరీష్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి : కొమిరెల్లి

-పైప్‌లైన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్



**నాగారం నవంబర్2,ప్రభాతవార్త :**
మంచినీటి సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 9వ.వార్డులో ఎస్వీ నగర్ రోడ్ నెంబర్ 1,3,5 మరియు విష్ణుపూరి కాలనీ,భాగ్య నగర్ కాలనీలలో మంచినీటి తీవ్రతను స్థానిక కౌన్సిలర్ గుర్తించారు.ప్రజలకు మంచినీటి ఇబ్బందులు కలుగకుండా బుధవారం మంచి నీటి సరఫరా మెయిన్ పైప్‌లైన్ పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో విష్ణుపూరి కాలనీ అధ్యక్షుడు కృష్ణమాచార్యులు,పడకంటి వీరేశం,బొల్లినేని రాజేష్,వాటర్ మాన్ కిరణ్,గోపి,నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో రైస్ మిల్లు కాలుష్యం నుండి రైతులను కాపాడాలి



పొలాల్లోని పంటపై పేరుకుపోయిన దుమ్ము, ధూళి దృశ్యం

**యాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త**
యాచారం మండల కేంద్రంలోని 215, 216, 217, 218 సర్వే నెంబర్లలో ఉన్నటువంటి శేషాద్రి రైస్ బ్రాయిలర్ మిల్లు నిర్వాకం మూలంగా చుట్టూ ఉన్నటువంటి భూముల రైతులు తీవ్రంగా ఆర్థికంగా, అనారోగ్యంతో తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారు. మిల్లుకు ప్రహరీ గోడ, సరైన సదుపాయాలతో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పొలాల్లోకి దుమ్ము, ధూళి, పొగ, చెత్త చెదారాలు చుట్టూ ఉన్న పొలాల్లోకి విపరీతంగా వస్తున్నాయి. దీని మూలంగా ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వ్యవసాయ పనులు చేసుకునే రైతులు పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ విషయమై రైతులు పలు సందర్భాల్లో అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందన్నారు. రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేక పలువురు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయ ంగా తయారైంది. నిబంధనలు పాటించని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## టిఆర్ఎస్ ఓటమి భయంతోనే దాడి : వేణుగోపాల్

-దాడికి నిరసనగా నాగారంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**నాగారం నవంబర్2,ప్రభాతవార్త :**
మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ ఓటమి భయంతోనే దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందని నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ అన్నారు.మంగళవరాం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రచారం నిర్వహిస్తుండగా వారి కాన్వాయ్‌పై జరిపిన దాడికి నిరసనగా నాగారం మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గుర్తు తెలియని దుండగులతో దాడి చేసి భయాభ్రాంతులకు గురి చేస్తున్న మీ నీచమైన దుష్కార్యాలు మునుగోడు ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.టిఆర్ఎస్ పార్టీకి మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో 4వ.వార్డు కౌన్సిలర్ లక్ష్మీ వేణుగోపాల్ ,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ కొండేటి ఎల్లారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి జెమ్మల్ల మధుగూడ్,జిల్లా మహిళ మోర్చా కార్యదర్శి భువనేశ్వరి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కొండబోయిన నాగరాజ్ యాదవ్,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శులు,జెమ్మళ్ల ప్రవీణ్ గౌడ్,జూపల్లి నరేష్, దుర్వసుల సుందర్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండేటి లక్ష్మారెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడు ఏనుగు మహేందర్ రెడ్డి,ఎలసాని నాగరాజ్ యాదవ్,జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మాధవ్ రావు,ఏనుగు మునీశ్వర్ రెడ్డి,బిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కమలాకర్,అక్కాల సురేష్,భరత్ ముదిరాజ్,శారద,మణి యాదవ్,కొండేటి లక్ష్మణ్ రెడ్డి, విజయ్,ధర్మేందర్,మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్‌గా కృష్ణయ్య

**కొందుర్గు, నవంబర్ 1, (ప్రభాతవార్త) :**
కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం.కృష్ణయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన చేవేళ్ల తహసీల్దార్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఇంత వరకు పనిచేసిన డిప్యూటీ తహసీల్దార్ నాన్యానాయక్ గత నెల 19వ తేదిన కలెక్టరేట్‌లో సివిల్ సప్లయ్ విభాగానికి బదిలీపై వెళ్లారు.

# రంగారెడ్డి జిల్లాలో జోరుగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు

-సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధక్షులు స్థిత ప్రజ్ఞ



**మొయినాబాద్ నవంబర్ 2, ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లాలో జోరుగా ఎమ్మెల్సి ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. బుదవారం మొయినాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, పెద్ద మంగళారం, కనకమామిడి, పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కిమ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయ నియెజకవర్గ ఎమ్మెల్సి ఎన్నికల ఓటర్ల నమోదు కోరకు రాష్ట్ర అధ్యక్షలు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ , కోశాధికారి నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్ దర్శన్ గౌడ్ కలిసి మండలంలోని కోన్ని జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సి అవసరాన్ని గుర్తు చేశారు, సిబిఎస్ యూనియన్ సంఘం ఎమ్మెల్సి అభ్యర్ది కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్దితప్రజ్ఞ మాట్లాడుతూ ఉపధ్యాయులకు కార్పోరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందేలా హెల్త్ కార్డులు ఉండాలన్నారు, ఉద్యోగులకు గుది బండలా మారిన సిపిఎస్ రద్దు కోసం కృషి చేస్తూన్నామన్నారు, ఇప్పటి వరకు గ్రాట్యుటి మరియు ఫ్యామిలి పెన్షన్ సాధించామని తెలిపారు, ఇంకా సర్వీస్ పెన్షన్ మిగిలి ఉందని దానిని కూడ త్వరలోనే సాధిస్తామని తెలిపారు, వీటితో పాటు ఉపధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యల్ని ముఖ్యంగా ఉపధ్యాయ ప్రమోషన్‌లతో పాటే పండిట్ పి.ఈ.టి ఉపాధ్యాయులకు పోస్టుల అబ్‌గ్రేడేషన్ సాధిస్తామన్నారు, కె.జి.బి.వి లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరు కూడ శ్రమ దోపిడీ కి గురవుతున్నామని తెలియజేశారు, వారికి స్కిమ్స్ ఇంప్లిమెంటేషన్ లేకపోవడం ఈఎచ్ఎస్ లాంటి సమస్యలను సాధించే బాధ్యత టిఎస్‌సిపిఎస్ఈయూ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత మన పైన ఉందని గుర్తుచేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు తహేర్ అలి, జిల్లా కార్యనిర్వహక అద్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి దూత కృష్ణ, మొయినాబాద్ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు,

## కొల్తూర్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

-విద్యుత్ కనెక్షన్స్ ఎక్కువ..ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ తక్కువ
-మరో కొత్త ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయాలి
-గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకటేశ

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త**
కొల్తూర్ గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని,సమస్యను పరిష్కరించాలని, కొన్ని నెలల నుంచి లోఓల్టేజితో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు, మరొక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పలుసార్లు తెలిపినా పట్టించుకోవటం లేదని కొల్తూర్ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యుడు వెంకటేశ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామంలోని యాదవసంఘం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ (బుడ్లు) ఉన్నట్లు అయితే వీటిపై సర్వీస్ కనెక్షన్స్ అధికంగ ఉండటం వల్ల విద్యుత్ సమస్య ఏర్పడుతుందని మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, వాటి స్థాయిని పెంచాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై అలియాబాద్ విద్యుత్ సెక్షన్ ఎఇ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని, చేస్తామని చెబుతున్నారు తప్ప సమస్యను పరిష్కరించటం లేదని అన్నారు. ఇకనైనా విద్యుత్ సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి కొల్తూర్‌లో విచారణ జరిపి విద్యుత్ సమస్యను పరిష్కరించటానికి మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిటిసి వెంకటేశ కోరారు. ఉదయం 6గంటల నుంచి 8వరకు ఈ సమయంలో ఎక్కువగా విద్యుత్ సమస్య ఎదురవుతుందని పరిష్కరించాలని ఆయన కోరారు. గత ఎనిమిది నెలల నుంచి విద్యుత్ సమస్యతో వినియోగదారులుగ ఇబ్బందులు పడుతున్నామని ఆయన తెలిపారు. ఈ విషయంపై ఆయనతో పాటు పలువురు బస్తీ వాసులు కూడ విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి కొల్తూర్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆయనతో పాటు పలువురు కోరుతున్నారు.

## గోదుమకుంట సమగ్రాభివృద్ధికి కృషి



గోదుమకుంట గ్రామంలోని మైత్రీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,నవంబరు2,ప్రభాతవార్తః**
గోదుమకుంట గ్రామంలోని వివిద కాలనీలను సమగ్రాభివృద్ధికి శక్తివం చన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మైత్రీనగర్ కాలనీలో గ్రామ పంచాయతీ నిధుల 4 లక్షలు,ఎంపి నిధులు 3 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్ధాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరి ధిలోని అన్ని వార్డులలో అంతర్గత సిమెంటు రోడ్లు,భూగర్బ మురుగు కాలువల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన నిధులు కేటాయి స్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నామని అన్నారు.రానున్న రోజుల్లో గోదుమకుంట గ్రామాన్ని ఆదర్శవంతం గ్రామంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.మంత్రి మల్లారెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.వార్డు సభ్యులు గ్రామాన్ని అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకోవడానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,కురుమ రజితశ్రీ మహేష్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ్,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం యా దవ్,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కీసర,నవంబరు2,ప్రభాతవార్తః**
అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు అన్నారు.మంగళవారం యాద్గార్‌పల్లి గ్రామంలో భారత డైనమిక్ విజిలెన్స్ సంస్ధ ఆద్వర్యంలో అవినీతి రహిత సమాజం కొరకు అవగాహనపై గ్రామసభను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎవరికైనా లంచం ఇవ్వడం,తీసుకోవడం నేరమన్నారు.అవినీతి ఉద్యోగులను వెంటనే గుర్తించి దోషులుగా శిక్షించాలని,సమాజంలో అవినీతి లేకుండా చేయడానికి ప్రజలు నడుం బిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ అధికారి వెన్నం ఉపేందర్,హెడ్ హెచ్‌ఆర్ సత్యనారాయణ,మోహన్,డిజిఎం ప్రసాద్,బిడిఎల్ మిధాని,హెడ్‌హెచ్‌ఆర్ బిడి నరసింహ్మా,పంచాయతీ కార్యదర్శి సుదర్శన్,ఉపసర్పంచ్ తర్రె మల్లేష్,ఎంపిటిసి జూపల్లి వెంకటేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అవినీతి రహిత సమాజంపై అవగాహనపై గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన చైర్మన్



తూంకుంట మున్సిపాల్టీలోని 3వ వార్డుకు చెందిన యాదమ్మకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో బాధిత కుటుంబసభ్యులకు ఆ చెక్కును అందజేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,పాల్గొన్న 4వ వార్డు కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన యాదమ్మకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం మంజూరు కావటంతో బాధిత కుటుంబ సభ్యులకు ఆ చెక్కును తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు అందజేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్‌ఫండ్ 25వేల రూపాయల చెక్కు బాధితురాలు యాదమ్మకు మంజూరు కావటంతో దానిని కుటుంబసభ్యులకు చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తూంకుంట మున్సిపాల్టీ 4వ వార్డు కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి సహకారం అందించాలి : సర్పంచ్ గణేష్



ఎల్లంపేట పాఠశాలకు టీచింగ్, లెర్నింగ్ మెటీరీయల్, పుస్తకాలను అందజేస్తున్న అకృతి ప్రాజెక్టు ప్రతినిధులు

**మేడ్చల్, నవంబర్ 2. ప్రభాతవార్త ః**
పాఠశాల అభున్నతికి ప్రతి ఒక్కరు చేయూతనందించినప్పుడే ఆ పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కనబర్చకలుగుతారని ఎల్లంపేట గ్రామ సర్పంచ్ గణేష్ అన్నాడు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు ఆకృతి ప్రాజెక్టు ఆధ్వర్యంలో టీచింగ్, లెర్నింగ్ మెటిరియల్, లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందించాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపాడు. ప్రతి ఒక్కరు తన శక్తిమేరకు సహకరించి పాఠశాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరాడు. అకృతి ప్రాజెక్టు సహకారం అందించడం అభినందనీయమన్నాడు. తన వంతు సహకారంగా పాఠశాలకు బీరువాను అందజేస్తున్నాని ఆయన హామి ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడ్ అఖిల, అకాడమిక్ లీడ్ శశికల, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిపో పరిధిలో రద్దు అయిన బస్సులను పునరుద్ధరించాలి : రవీందర్‌గుప్తా

**యాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త**
కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపో పరిధిలో రద్దు అయిన బస్సులను వెంటనే పునరుద్ధరించాలని పిఆర్‌జి ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి రవీందర్‌గుప్తా డిపో అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్సులను రద్దు చేయడంతో చాలా మంది ప్రజలు, విద్యార్థులు, రోజు వారీ కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డిపో పరిధిలో ఉదయం, సాయంత్రం సమయంలో విద్యార్థుల కోసం కొన్నింటిని ప్రారంభించినప్పటికీ సామాన్య ప్రజలు ప్రయాణించే బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించలేదన్నారు. డిపో నుండి అన్ని గ్రామీణ ప్రాంతాలకు గతంలో మాదిరిగా యధావిధిగా బస్సులు నడిపించాలని ఆర్టీసి అధికారులకు ఎన్నిమార్లు వినతిపత్రాలు అందించినా స్పందించడం లేదన్నారు. ప్రజల మేలు కోసం ఆర్టీసి అధికారులు బస్సులు నడపాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి నవంబర్2,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన కలకొండ కవిత అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయాన్ని స్థానిక యువ నాయకుడు చెవిటి విజయ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చెవిటి విజయ్ ,బర్ల చెన్నయ్య, రాఘవులు చారి,మార్గదర్,సుధాకర్ రెడ్డి,జిల్లాల జంగయ్య,చెవిటి పెంటయ్య,చవిటీ మహేష్,బుర్ర మోని గిరి యాదవ్,యాదగిరి చారి,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం : ఎస్ఐ వెంకటేష్

**తలకొండపల్లి నవంబర్2,ప్రభాతవార్త :** రాజీ మార్గమే రాజమార్గం అన్ని లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సబ్ ఇన్స్‌పెక్టర్ బి.వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...ఈ నెల 12వ తేదిన ఆమనగల్ కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవచ్చుని తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తమ కేసులను రాజీ మార్గం ద్వారా రాజీ పడొచ్చు అని చిన్న చిన్న తగదాలు,యాక్సిడెంట్లు, భూతగాదాలు,చీటింగ్,దొంగతనం తదితర కేసుల పరిష్కరానికి రాజీమార్గాని ఎంచుకోవాలని మండల ప్రజలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## జోడోయాత్రలో గాయపడిన కిరణ్ యాదవ్‌కు పరామర్శ



కిరణ్ యాదవ్‌ను పరామర్శిస్తున్న యాదవ సంఘం నాయకులు

**శంషాబాద్ నవంబర్2,ప్రభాతవార్త :**
శంషాబాద్‌లో మంగళవారం జరిగిన రాహుల్ గాంధీ జోడో యాత్రలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ నాయకుడు పి.కిరణ్ యాదవ్ తోపులాటలో కిందపడి గాయాల పాలయ్యారు.కాలుకు తీవ్ర గాయమైన ఆయనను శంషాబాద్ మున్సిపల్ మండలం యాదవ సంఘం నాయకులు బుధవారం పరామర్శించారు.యాదవ సంఘం నాయకులు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్,నాన్నవాళ్ల కుమార్ యాదవ్,బండి శ్రీధర్ యాదవ్, పి.జ్ఞానేశ్వర్ యాదవ్,కృష్ణ యాదవ్,తదితరులు కిరణ్ కుమార్‌ను పరామర్శించారు.

## అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం



ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను సన్మానిస్తున్న మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త :**
అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నికై తొలిసారిగా తెలంగాణకు వచ్చిన మల్లిఖార్జున ఖర్గేను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేశాయన్నారు. రాబోవు ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందన్నారు.

## ముదిరాజులను ఎ గ్రూపులోకి మార్చుటకు ఉద్యమించండి : అధ్యక్షులు



.నూతన కమిటీతో ముదిరాజ్ సంఘం నాయకులు

**దోమ.నవంబర్ 2 ప్రభాతవార్త :** ముదిరాజులను బిసి డి నుండి ఎలోకి మార్చుటకు ఉద్యమించా లని పర్గి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం రామస్వామి,నాయకులు హన్మంతు ముదిరాజ్‌లు తెలిపారు.బుదవారంనాడు దోమ మండల కేంద్రంలో దోమ గ్రామ ముదిరాజ్ సంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అద్యక్షులు టంకరి వెంకటయ్య,ఉపాద్యాక్షులుగా నీలి వెంకటయ్య, బోయినియాదయ్య.కార్యదర్శిగా గొడుగువెంకటేశ్ మీడియా కన్వీనర్‌లగా బోయిని అనంతయ్య, బోయిని నవీన్ సహాదారులుగా బిచ్చయ్య, అనంతయ్య,నర్స య్య,వెంకటయ్య,ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల మాజి జడ్‌పిటిసి బోయినిలక్ష్మయ్య ,తాలుకా నాయకులు మోత్కూర్ రామ క్రిష్ణా, చిగుర్లపల్లిబుచ్చయ్య, ప్రకాశ్, దోమ మండల ముదిరాజ్ సంఘం అద్యక్షులు కిష్టాపురం నర్సిములు, కార్యదర్శి చందు,వివద గ్రామాల అద్యక్షులు, కార్యదర్శులు పాల్గోన్నారు.



కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు



షాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

# ఓటమి భయంతోనే టిఆర్ఎస్ దాడులు

**యాచారం మండలంలో**

**యాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గంలోని పలివెలలో బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ దాడికి నిరసనగా బుధవారం యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ చిత్రపటాన్ని దహనం చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇవ్వడం జరిగింది. ప్రజల నుండి బిజెపికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కావాలనే టిఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు ఓటుతోనే టిఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఓటమి భయంతోనే బీజేపీ నాయకులపై దాడి చేశారని బీజేవైఎం స్వచ్ఛ భారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము తెలిపారు. బుధవారం జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడిని ఖండిస్తూ షాబాద్‌లో జాతీయ రహదారిపై రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ. ... మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే పలివెల గ్రామంలో బీజేపీ నాయకులపై దాడికి దిగారన్నారు. టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సురేష్, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాణెయ్య, మండల ప్రధాన కార్యదర్శి హరీష్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఆనంతం, బీజేవైఎం మండల అధ్యక్షులు దాదె మహేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, నాయకులు స్వామి, దయాకర్, విక్రమ్, రాకేష్ తదితరులు ఉన్నారు.

**శంకర్‌పల్లిలో**

**శంకర్‌పల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :** జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్‌ని మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం కొనసాగుతుంటే పలివెల గ్రామంలో టీఆర్ఎస్ గుండాలు ఈటెల రాజేందర్‌పై, బీజేపీ కార్యకర్తలపై దాడికి దిగడం ఆరాచకం, మునుగోడు నియోజకవర్గంలో ఓటమి భయంతో దాడికి దిగిన టీఆర్ఎస్ గుండాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్ అధ్యక్షులు బిర్లా సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు బిర్లా సురేష్, మండల అధ్యక్షులు రాములుగౌడ్, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహ్మారెడ్డి, జైరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్, రాజేందర్‌సింగ్, సీనియర్ నాయకులు నర్సింహ్మారెడ్డి, క్రిష్ణారెడ్డి, నాయకులు వీరేందర్, ఆంజనేయులు, మచెందర్, నరేందర్, సత్యనారాయణ గౌడ్, అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, నవంబర్ 1, (ప్రభాతవార్త) :** మునుగోడు ఎన్నికల ప్రచారంలో ప్రశాతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ నాయకులు దాడికి పాల్పడటం సిగ్గుచేటాని షాద్‌నగర్ బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం షాద్‌నగర్ పట్టణం ముఖ్యకూడలిలో షాద్‌నగర్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, మునుగోడు ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని భావించి బీజేపీ నేతలపై దాడులు చేయిస్తున్నారని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్త, చెట్ల వెంకటేష్, చీట్టం లక్ష్మీకాంత్‌రెడ్డి, జి.భాస్కరాచారి, బాలకృష్ణ, శ్యామ్‌సుందర్‌రెడ్డి, హరీష్‌ముదిరాజ్, నర్సింహా, పిట్టల సురేష్, శ్రీశైలం, ప్రవీణ్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Mukkamula Yadagiri, S/o. Mukkamula Mallaiah, approa ched our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece. and parcel of the Open Place in Premises of House bearing No.11-52/6, (PTIN No.1178004183), admeasuring 120 Sq.yards or equivalent to 100.33 Sq.mtrs, Situated at Ibrahimpatnam.(Proper) Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy Dist, under Ibrahimpatnam Municipality and Bounded as follows:-**NORTH** :House No.11-52/6 Part belongs to vendor, **SOUTH:** 3 ft Lane, **EAST:** 20 ft Wide Road, **WEST:** Neighbours Land, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO,**
**A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019**

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం

-సైబేజ్ సంస్థ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్



పూడూరు మండలం సోమన్‌గుర్తిలో పాఠశాల అదనపు గదిస్లాబ్ నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**పూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త :** పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని సైబేజ్ సంస్థ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ తెలిపారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో సైబేజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ వారు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో మంజూరీ చేసిన ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణపు పనులను సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ సంస్థనుండి ఇదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బేంచీలు, కుర్చీలు తదితర సామాగ్రిని అందజేశామని వివరించారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదువుకొని ఉన్నత పదవులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిలయ్య, ఉపాధ్యాయులు రాము, నరేందర్, మజీద్, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చొరవతో నాగులపల్లికి బస్సు సౌకర్యం

-ధన్యావాదాలు తెలిపిన యువకులు, విద్యార్థులు



హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువకులు

**పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని రుద్రారం, నర్సాపూర్, నాగులపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేక కళాశాలలకు, పాఠశాలలకు వెళ్ళడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి తాండూరు డిఎంతో మాట్లాడి బస్సు సర్వీసును ప్రారంభించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడంతో నాగులపల్లి, రుద్రారం, నర్సాపూర్ గ్రామాల యువకులు, విద్యార్థులు తదితరులు ఎంఎల్‌సికి ధన్యావాదాలు తెలిపారు.

## మన ఊరు-మన బడితో పాఠశాలల అభివృద్ధి



**పరిగి నవంబర్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మనబడి పథకంతో పాఠశాలలను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చని పరిగి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. పరిగి మున్సిపాలిటీలో గల కేంద్ర బాలికల ప్రాథమిక పాఠశాలకు, మన ఊరు -మనబడి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో, చేయాల్సిన పనుల గురించి అధ్యాపకులతో మరియు విద్యార్థినులతో చర్చించారు. పాఠశాలలో ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు, అభివృద్ధి పనుల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మునీర్, రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు కనకచారి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్ తహసీల్ధార్ బదిలీ



బదిలీపై వెళ్లిన తహసీల్ధార్.

**బొంరాస్‌పేట్ నవంబర్2, ప్రభాతవార్త :** వికారాబాద్ మండల తహసీల్ధార్‌గా విధులు నిర్వహిస్తు బదిలీపై బొంరాస్‌పేట్ మండల నూతన తహసీల్ధార్‌గా షర్మిల రావడం జరిగింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వహీదాఖాతుమ్ వికారాబాద్‌కు బదిలీపై వెళ్ళారు. ఆమే మండలంకు వచ్చిన నాటి నుండి మండల ప్రజలకు అందించిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. తహసీల్ధార్ కార్యలయ సిబ్బంది వహీదాఖాతుమ్‌కు శాలువ పూలదండలతో కార్యలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్ధార్ కావలి రవి, ఆర్ఐ రవింద్రచారి, కార్యలయ సిబ్బంది, రవినాయక్, విఆర్ఏలు పాల్గోన్నారు.

## ఆహార భద్రత పథకం కంది పంటల పరిశీలన

-వ్యవసాయ అధికారి పద్మావతి

**బొంరాస్‌పేట్, నవంబర్2, ప్రభాతవార్త :** జాతీయ ఆహర భద్రత పథకంలో భాగంగా బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి రేగడిమైలారం గ్రామంలో క్షేత్రస్థాయిలో కందిపంటలను పరిశీలించారు. కందిపంటలో ఆకుగూడ పురుగును అధికంగా పూతదశలో ఆశించినట్లైతే పంట దిగుబడి తగ్గే ఆవకాశం ఉందన్నారు. పురుగు నివారణ కోసం రైతులు మోనోక్రోటోఫాస్ 36% ఎస్ఎల్ 1.6మి.లీ లేదా క్వినాల్ఫాస్ 25% ఈసి 2.0మి.లీపురుగుల మందులను లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ హేమ, రైతులు పాల్గోన్నారు.



కంది పంటలను పరిశీలిస్తున్న ఎఓ పద్మావతి.

# ఈటలపై దాడికి నిరసనగా బిజెపి ధర్నా



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు.



మాట్లాడుతున్న సందీప్‌కుమార్



వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

### తాండూరులో పట్టణంలో

**తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ గుండాలు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హెజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై చేసిన భౌతిక దాడి హేయనీయమని బీజేపీ నేతలు అన్నారు. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు తాండూరు పట్టణ పార్టీ అధ్యక్షులు గోరెపల్లి సుదర్శన్‌గౌడ్ ఆద్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, నాయకులు నరేష్ మహారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడిని నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ గుండాలు బీజేపీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై చేసిన దాడి హేయనీయమని అన్నారు. మునుగోడులో బీజేపీ అభ్యర్థి గెలుపు సంకేతాలను జీర్ణించుకోలేక భయంతోనే టిఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, టిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అంతారం లలిత, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు సాహు శ్రీలత, కౌన్సిలర్ బంటారం లావణ్య, నాయకులు బంటారం భద్రేశ్వర్, దోమ కృష్ణ, భాను పవార్, రామ్ జీ, శ్రీనివాస్, మహేష్, నీరటి రవి, ప్రహ్లాద్‌రావు, రాంచదర్, ప్రకాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దేముల్ మండలంలో

**పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెరాస ప్రభుత్వం చేస్తున్న గూండా రాజకీయాలు మానుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్ హెచ్చరించారు. మునుగోడు నియోజకవర్గంలోని పలవెల గ్రామంలో ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తు బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో తెరాస ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ప్రజాస్వామికంగా ప్రచారం చేస్తున్న సమయంలో తెరాస ఎంఎల్‌సి పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వారి అనుచరులతో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై, బిజెపి కార్యకర్తలపై, వారి వాహనాలపై రాళ్ళతో, కర్రలతో దాడిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. తెరాస నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన రాబోయే రోజులలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేవైఎం కార్యదర్శి రమేష్ సాగర్, ఎస్‌సి మోర్చా ఉపాధ్యాక్షులు భూమె నర్సింహ, మండల ప్రధానకార్యదర్శి హరీష్‌గౌడ్, రాము, సోషల్ మీడియా కో కన్వీనర్ యాదయ్యగౌడ్, ప్రదీప్, శేఖర్, పరిపూర్ణచారీ పాల్గొన్నారు.

### పూడూరు మండలంలో

**పూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా మంగళవారం ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు జరిపిన దాడికి నిరసనగా బుధవారం పూడూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్ అద్వర్యంలో బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా పూడూరు ప్రధాన కూడలిలో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీస్ జులుం నశించాలి, సిఎం కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు వెంకటయ్య ముదిరాజ్, ప్రభాకర్‌రెడ్డి, రాజు, మాణిక్యం, అనంతయ్య, శేఖర్, వేణుగోపాల్‌చారి, అనీల్ కుమార్, కంకల్ రవీందర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మర్పల్లి మండలంలో

**మర్పల్లి నవంబర్ 2 ప్రభాతవార్త :** మునుగోడులో ఈటెల రాజేందర్ పై జరిగిన నిరసిస్తూ బుధవారం మర్పల్లి మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తలు ధన్నా నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు రోడ్డుపై బైఠాయించారు మండల బిజెపి అధ్యక్షులు మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతు మునుగోడులో ఓడిపోతామనే భయంతోనే దాడులు చేస్తున్నారని అన్నారు దాడులు చేసిన టిఆర్ఎస్ కార్యకర్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాడ్ చేశారు. ఎన్ని దాడులు చేసిన బిజేపి విజయాన్ని అపలేరని అన్నారు టిఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు సరైన బుద్ది చెపుతారన్నారు ఉప ఎన్నికల్లోనే కాదు వచ్చె ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపడం కాయమన్నారు ఈకార్యక్రమంలో రమేశ్వర్‌రెడ్డి పలువురు కార్యకర్తలు పాల్గోన్నారు.

### బొంరాస్‌పేట్ మండలంలో

**బొంరాస్‌పేట్, నవంబర్2, ప్రభాతవార్త :** మునుగోడు శాసన సభ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ పార్టీ గుండాల దాడికి నిరసనగా మండల బిజెపి అధ్యక్షులు నర్సిములు అధ్వర్యంలో జాతీయ రహదారి 163పై కెసిఆర్ చిత్రపటంకు నిప్పంటించి రోడ్డుపై నిరసన తెలిపారు. మునుగోడులో బిజెపి పార్టీకి పెరుగుతున్న అదరణను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నరని, దమ్ముంటే ప్రజాస్వామిక పద్దతిలో గెలిచి చూపించాలని అన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మరికొందరు తమ అనుచరులతో ముందస్తు వ్యూహంలో భాగంగా సంచులలో రాళ్ళు తీసుకువచ్చి ఈటెలపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడి అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగురావు, తాలుక ఐటీసెల్ సోషల్ మిడియా కోకన్వీనర్ ముకుంద, ఉపాధ్యాక్షులు రాజు, ఓబిసి మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్, కిసాన్‌మోర్చ ఉపాధ్యాక్షులు రామయ్య, అనిల్ నాయక్, భీమనాయుడు, వెంకటయ్య, కార్యకర్తలు పాల్గోన్నారు.

### కొడంగల్‌లో



దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి కార్యకర్తలు



రోడ్డుపై నిరసన తెల్పుతున్న బిజెపి నాయకులు.



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళనలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై టీఆర్ఎస్ నాయకుల దాడి హేయమైన చర్య అని బీజేపీ సీనియర్ నాయకులు పున్నంచంద్‌లాహోటీ, పార్టీ జిల్లా కార్యదర్శి కె.చంద్రప్ప తదితరులు అన్నారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడికి నిరసనగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమిని గ్రహించిన టీఆర్ఎస్ నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తు ఎమ్మెల్యే ఈటెలపై దాడికి పాల్పడడం జరిగిందన్నారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు టీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కరాటే శ్రీను, లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

# శుక్రవారం శంషాబాద్‌లో సదరు ఉత్సవాలు

## -హాజరుకానున్న ప్రముఖులు...భారీ ఏర్పాట్లు

**శంషాబాద్ నవంబర్2, ప్రభాతవార్త :** శంషాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే సదరు ఉత్సవాలను శుక్రవారం రాత్రి నిర్వహించాలని నిర్ణయించినట్లు యాదవ సంఘం అధ్యక్షుడు నాన్నవాళ్ల కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ బండి శ్రీకాంత్ యాదవ్, ఆయిల్ బోయిన కృష్ణ యాదవ్, పిల్లనగోయిల జ్ఞానేశ్వర్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ... శుక్రవారం సాయంత్రం సదర్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జైపాల్ యాదవ్, బడుగు లింగయ్య యాదవ్, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవ సోదరులు తమ పశు సంపద అయిన దున్నపోతులను అందంగా అలంకరించి సదర్ వేడుకల్లో వాటితో విన్యాసాలు చేయిస్తారని వివరించారు. యాదవ సోరులతో పాటు మున్సిపల్ మండల ప్రజలందరూ ఇందులో పాలుపంచుకోవాలని కోరారు.



షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాజ్యసభ మెంబర్ బడుగు లింగయ్య యాదవ్‌కు ఆహ్వానం పత్రం అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

## రెడ్‌క్రాస్ సొసైటీ సాయం స్ఫూర్తిదాయకం

-జిల్లా కలెక్టర్ నిఖిల



కిట్లను అందజేస్తున్న కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, నవంబర్ 02, ప్రభాతవార్త:** భారీ వర్షాల కారణంగా ఇల్లు దెబ్బతిన్న వారికి తక్షణ సాయం అందించి బాధితులకు అండగా ఉంటున్న రెడ్ క్రాస్ సొసైటీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న నిస్సహాయులకోసం టార్పలిన్, వంట పాత్రలు, ఆరోగ్య సామాగ్రి కిట్లను బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా నిలిచి, విపత్తు సమయాల్లో విశిష్ట సేవలందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని అన్నారు. విపత్తు సమయాల్లో ప్రతి ఒక్కరు బాధితులకు అండగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి అశోక్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్, అడిషనల్ ఎస్పీ రషీద్, డిపిఓ మల్లారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సాయిచౌదరి, జిల్లా కోశాధికారి డాక్టర్ సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఓటమి భయంతోనే ఈటెల కాన్వాయ్‌పై దాడి

-మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య



**చౌడాపూర్ నవంబర్2, ప్రభాతవార్త :** మునుగోడో ఉప ఎన్నికలో టిఆర్ఎస్ ఓటమి భయంతోనే హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారని, దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అన్నారు. ఈటల కాన్వాయ్‌పై భాజపా ప్రచార రథాలపై, కార్యకర్తలపై టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడికి నిరసనగా, రాష్ట్ర భాజపా ఆదేశాలకు మేరకు చౌడపూర్ మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, రామాంజనేయులు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకుడు జనార్ధన్ , యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, శ్రీను, నరేశ్ ముదిరాజ్, గోపాల్, చెన్నయ్య, రమేష్, చరణ్, శివకుమార్, నరేష్, పటేల్, భీమయ్య, మహేష్, పాల్గొన్నారు.

## యాదవుల ఐకమత్యానికి ప్రతీక సదర్ సమ్మేళనం



సదర్ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ్ సంఘం నాయకుల

**యాచారం, నవంబర్ 2 ప్రభాతవార్త** మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి శ్రీ మల్లిఖార్జునస్వామి యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యాదవుల సదరు సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సిఐ లింగయ్య, ఎస్ఐ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐకమత్యానికి ప్రతీక సదర్ సమ్మేళనమన్నారు. సదర్ కార్యక్రమం నిర్వహించిన యాదవ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లతో అందంగా ముస్తాబు చేసిన దున్నారాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదవ్ సంఘం వారు మాట్లాడుతూ యాదవులకు సదరు ఉత్సవం లక్ష్మీ పూజ వంటిదన్నారు. దున్నపోతులను, ఆవులు, గొర్రెలను అన్నం పెట్టే తల్లులుగా భావిస్తామన్నారు. సదరు ఉత్సవం రోజున దున్నలకు శుభ్రంగా స్నానం చేయించి పూలదండలతో అందంగా అలంకరించి పండుగలా జరుపుకుంటామన్నారు. ఈ వేడుకను చూసేందుకు ఇతర గ్రామాల నుండి జనాలు భారీగా తరలివచ్చారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

-ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

**పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఐదుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు అయిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4050లను స్వాదీనం చేసుకొని కేసునమెదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య



సెమినార్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

**కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త** వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో సెమినార్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టం-సవాళ్ళు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ఉపాధిహామీ కూలీల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ.600లకు పెంచాలని అలాగే 200 పనిదినాలు కల్పించాలన్నారు. ఆయా అంశాలపై నిర్వహించనున్న సెమినార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, సంఘం ఉపాద్యక్షులు నరేందర్, కొత్తూరు చంద్రయ్య, దస్తయ్య, జగన్, వెంకటేష్, బాలు, సత్తయ్య, కాశప్ప, శకనప్ప, రాములు పాల్గొన్నారు.

## మరమ్మతుకు నోచుకోని ఘాన్సీమియా గూడ పోచమ్మ గుడి బోర్ వెల్



మరమ్మతుకు నోచుకొని బోరు వెల్ దృశ్యం

**శంషాబాద్ నవంబర్2, ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని ఘాన్సీమియాగూడ గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న బోర్ వెల్ చెడిపోయి నెల రోజులు కావస్తున్నా దాన్ని మరమ్మతులు చేయించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ఈ బోర్వెల్ ద్వారా గ్రామంలోని మంచినీటి సరఫరా ట్యాంకుకు నీరు వెళ్తుందని దీనితో పాటు చుట్టుపక్కల ఇళ్లల్లోని ప్రజలు ఈ బోర్ నీటిని ఉపయోగిస్తూ ఉంటారని స్థానికులు తెలిపారు. బోర్ వెల్ చెడిపోయి దాదాపు నెల రోజులు కావస్తున్నప్పటికి దానిని మరమ్మతు చేయించడానికి ఎవరు ముందుకు రావడం లేదని గ్రామపంచాయతీ కార్యాలయంలో పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బోర్ వెల్ మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బస్తీవాసులు కోరుతున్నారు.

## విద్యార్థులకు దుస్తులను పంపిణీ



విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ట్రస్ట్ నిర్వహకులు

**కొడంగల్, నవంబర్ 2ప్రభాతవార్త** మండలంలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొడంగల్ పట్టణానికి చెందిన వినాయక ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు బాలప్రకాష్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్ మాట్లాడుతు విద్యార్ధుల విద్యాభివృద్ధిలో భాగంగా వినాయక ట్రస్ట్ నిర్వహకులు విద్యార్ధులకు చేయూత అందించడం హర్షణీయమన్నారు. ఇందుకుగాను ట్రస్ట్ నిర్వహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్ధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి...

**కొడంగల్ రూరల్, నవంబరు 2 (పభాతవార్త):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కొడంగల్ అధ్యక్షుడు జీ.జగన్‌మోహన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు కొత్తూర్ చంద్రయ్య, కోస్గి దస్తప్ప, ఎర్ర రమేశ్, కేశవ్ తదితరులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన కూర రఘురెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు